సాక్షి ఒడిశా
శుక్రవారం | 12 | సెప్టెంబర్ | 2025

విక్రమ్‌దేవ్ వర్మ జీవిత చరిత్ర చెప్పాలి

జయపురం: విద్యాదాత, సాహితీ సామ్రాట్ రాజర్షి విక్రమ దేవ్ వర్మ జీవిత చరిత్రను విశ్వ విద్యాలయ పాఠ్య పుస్తకాల్లో చేర్చాలని జయ పురం సాహిత్య పరిషత్ ప్రతినిధులు విక్రమదేవ్ విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ దేవీ ప్రసాద్ మిశ్రాకు విజ్ఞప్తి చేశారు. గురువారం జయపురం సాహితీ పరిషత్ అధ్యక్షుడు హరిహర కరసుధా పట్నాయిక్, కార్యదర్శి నిరంజన్ పాణి గ్రహి, నబకృష్ణ చౌదురిలు కలసి దేవీ ప్రసాద్ మిశ్రాకు వినతి పత్రం సమర్పించారు. విక్రమదేవ్ వర్మ ప్రముఖ సాహితీ వేత్త అని, ఆయన అనేక రచనలు చేశారని, అలాగే విద్యాప్రగతికి ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. విక్రమ దేవ్ వర్మ ప్రముఖ రచయిత అని ముఖ్యంగా నాటక రచ యిత, గేయ రచయిత, కవి అని విక్రమ దేవ్ కళా శాల అతని అవధానమని తెలిపారు. ఈ యేడాది విక్రమదేవ్ వర్మ 157 వ జయంతి ఉత్సవాల సం దర్భంగా జిల్లాలో వివిద పాఠశాలు, కళాశాలలో 232 స్థానాలలో ఆయన జయంతి వేడుకలు నిర్వహించారని తెలిపారు. ఆయా పాఠశాలలో విక్రమదేవ్ జీవన చరిత్రను విద్యార్థులకు బోధిం చామని, విక్రమ దేవ్ వర్మ చరిత్ర పాఠ్య పుస్త కాలలో చేర్చితే ఆయన జీవిత చరిత్ర నుంచి విద్యార్థులు స్ఫూర్తి పొందుతారని తెలిపారు.

న్యూస్‌రీల్

విద్యుత్ కార్యాలయం ఎదుట ఆందోళన



నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

రాయగడ: జిల్లాలోని రామనగుడ సమితి గోగుపాడు పంచాయతీ పరిధి అడమగుడ గ్రామస్తులు విద్యుత్ కార్యాలయం ఎదుట గురువారం ఆందోళన చేపట్టారు. గత రెండు వారాలుగా గ్రామం అంధకారంలో ఉందని, విద్యుత్ లైట్లు వెలగపోవడంతో ఈ పరిస్థితి నెలకొందని వివరించారు. ఈ విషయమై పలు మార్లు విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసు కెళ్లినప్పటికీ ఫలితం లేకపోవడంతో విద్యుత్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. వీరికి మద్దతుగా జిల్లా పరిషత్ సభ్యుడు టం గుడు శ్రీధర్, సమితి అధ్యక్షుడు బంధానిది బెహర, పిపంకు లబల, రంజిత్ నాయక్ బెహర తదితరులు ఆందోళనలో పాల్గొన్నారు. సమాచారం తెలుసుకున్న విద్యుత్ శాఖ జేఈ బాసుదేవ్ పండ సంఘటన స్థలానికి చేరుకొని గ్రామస్తులతో మాట్లాడారు. వారం రోజుల్లో పరిస్థితి చక్కబెడతానని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



నదిలో లభ్యమైన మృతదేహం

మల్కన్‌గిరి: జిల్లాలోని కలి మెల సమితి ఎంవీ 79 పోలీ సుస్టేషన్ పరిధి గిరకానపల్లి పం చాయతీ సమీపంలోని పోటేరు నదిలో గురువారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం కనిపించింది. దీంతో స్థానికులు ఎంవీ 79 పోలీసుస్టేషన్‌కు సమాచారం ఇవ్వడంతో ఐఐసీ చంద్రకాంత్ తండి తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకున్నారు. అగ్నిమాపక బృందం తో మృతదేహాన్ని బయటకు తీశారు. అయితే నీటిలో 3, 4 రోజులుగా మృతదేహం ఉండిపో వడంతో గుర్తుపట్టలేనివిధంగా మారిపోయిం ది. కేసు నమోదు చేసిన పోలీసులు పోస్టుమా ర్టంకు కలిమెల ఆరోగ్య కేంద్రానికి తరలి స్తామని తెలిపారు. మృతదేహం కోసం ఎవ రైనా వస్తే అప్పగిస్తామని పేర్కొన్నారు.

గృహ నిర్మాణాలు పరిశీలన



లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఖెముండొ

రాయగడ: జిల్లాలోని కల్యాణ సింగుపూర్‌లో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహక అధికారి అక్షయ కుమార్ ఖెముండొ గురువారం పర్యటిం చారు. దీనిలో భాగంగా సమితి పరిధి పర్శాలీ పంచాయతీలోని కద్రకబందిలి, పొంచుకుడి, ఢెప్పాపాడ, టొమెలోసిల గ్రామాల్లో పీఎం జన్ మన్ పథకంలో భాగంగా నిర్మితమవుతున్న గృ హ నిర్మాణాలను పరిశీలించారు. ఇచ్చిన కాల వ్యవధిలో భాగంగా నాలుగు నెలల్లో గృహల నిర్మాణాలు పూర్తి చేయగలిగితే అదనంగా మరో రూ.20 వేలు, ఆరు నెలల్లో పూర్తి చేసిన లబ్ధిదా రులకు అదనంగా రూ.10 వేల ఆర్థిక సాయం ప్రభుత్వం అందిస్తుందని వెల్లడించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అయితే సంబంధిత శాఖ అధికా రులు ఎప్పటికప్పుడు అభివృద్ధి పనులకు సం బంధించి పర్యవేక్షణ లోపం కొట్టొచ్చినట్లు కని పిస్తోందని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈనెల 30వ తేదీలోగా గృహ నిర్మాణాలకు సంబంధిం చి నివేదిక సమర్పించాలని ఆదేశించారు.

డోలీలో ప్రసవ వేదన



డోలీలో గర్భిణిని తీసుకువెళుతున్న దృశ్యం

రాయగడ: జిల్లాలోని కాశీపూర్ సమితి డం గాశిలి పంచాయతీలోని ఖంబపదర్ గ్రామం లో నిండు గర్భిణికి పురిటి నొప్పులు రావడం తో గ్రామస్తుల సాయంతో డోలీలో మోసుకుం టూ వెళ్లారు. గ్రామానికి చెందిన ఆలీ మాఝి అనే గర్భిణికి పురిటి నొప్పులు రావడంతొ గ్రామస్తులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అయితే గ్రామానికి వెళ్లేందుకు రహదారి సౌకర్యం లేకపోవడంతో అంబులెన్స్ గ్రామశివారులో ఆపేయాల్సి వచ్చింది. గత్యం తరం లేక గర్భిణిని ఒక మంచం మీదు కూర్చోబెట్టి నలువైపులా గ్రామస్తుల సాయం తో అంబులెన్స్ వద్దకు కొండలు,గుట్టలు దాటు కుంటూ తీసుకువెళ్లారు. అనంతరం కాశీపూర్ పీహెచ్‌సీకి ఆమెను తరలించారు.

రానున్న మార్చికి..
భారత్ మాల ప్రారంభం



కొరాపుట్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న గవర్నర్ హరిబాబు



సీఎల్పీ నాయకుడు రామచంద్ర ఖడం వినతి పత్రం పరిశీలిస్తున్న గవర్నర్

- గవర్నర్ కంభంపాటి హరిబాబు

కొరాపుట్:

రానున్న 2026 మార్చి ఆఖరు లోపల భారత మాల రోడ్డుని ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని గవర్నర్ డాక్టర్ కంభంపాటి హరి బాబు ప్రకటించారు. గురువారం సాయంత్రం కొరాపుట్ జిల్లా కేంద్రంలోని సద్భావన స్వగృహం లో ఆయన మీడియాతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా రూ.20 వేల కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఆరు అంచెల ఎక నామిక్ కారిడార్ నిర్మాణం దాదాపు పూర్తయ్యిం దని తెలిపారు. ఆంధ్రా–ఒడిశా సరిహద్దులో ఇప్పటికే నిర్మాణం పూర్తయిన కవల టన్నెల్స్ ఎం తో ప్రతిష్ఠాత్మకంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ టన్నెల్స్‌ను తాను సందర్శించానని చెప్పారు. వీటి వల్ల పర్యాటకం అభివృద్ధి చెందుతున్నారు. ఈ టన్నెల్స్ ఒక ఇంజినీరింగ్ అద్భుతమని, తాను కూడా ఇంజినీరింగ్ చదివానని గుర్తు చేశారు. ఈ భారత్ మాల వల్ల ఆంధ్రా, ఒడిశా, చత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. కొరాపుట్ జిల్లాలో దేవమాలి పర్వతం ఒక అద్భు తమని తెలిపారు. అంతర్జాతీయ పర్యాటకులు వస్తున్నందున అక్కడ ఆ స్థాయిలో సౌకర్యాలు కల్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కొరాపుట్, మల్కన్‌గిరి జిల్లాల్లో తాను చేసిన పర్యటన మరపు రానిదని పేర్కొన్నారు. కొరాపుట్ జిల్లాలో రాజ పుట్ వద్ద గిరిజన మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించి లక్షపతి పథకానికి గుర్తింపు తీసుకువ చ్చారని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం వద్ద కొరా పుట్ జిల్లాలో లక్షలాది ఎకరాల భూమి ఉంద న్నారు. ఈ భూమిని అభివృద్ధిలోకి తీసుకురావాల్సి ఉందన్నారు. కొరాపుట్ జిల్లాలో వైద్య సదుపా యాలు చాలా ఉన్నాయన్నారు. అవసరమైతే ప్రైవేట్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల మద్దతు కూడా ఉంటుందన్నారు. అంతకుమించిన వైద్యస దుపాయాలు ప్రభుత్వం అందిస్తోందని గుర్తు చేశారు. ఈ ప్రాంతంలో నాల్కో, హాల్ వంటి పరి శ్రమలు ఉన్నాయని, మరింత అభివృద్ధి చేసేం దుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని చెప్పారు. ఆదివాసీల హక్కుల సంరక్షణకు చర్యలు తీసుకుం టామన్నారు. కొతియాకు కూడా పరిష్కారం వస్తుందన్నారు. ఈ ఏడాది చివరి నాటికి ప్రభుత్వ అటవీ భూముల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. జల జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ తాగునీరు అందించాలనన్న పీఎం మోదీ స్వప్నం సాకారమ వుతుందన్నారు. మల్కన్‌గిరి జిల్లాలో సీతా కుండ్ పర్యటక ప్రాంతం అభివృద్ధికి ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేయడానికి బ్యాంకుల పనితీరుపై సమీక్ష చేశానని గవర్నర్ పేర్కొన్నారు. ముఖ్యంగా ముద్ర లోన్ విజయ వంతం చేయడానికి అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఇరు జిల్లాలోనూ ప్రతి పేదవాడి సొంతింటి కల నెరవేరుతుంద న్నారు. అంతకు ముందు మల్కన్‌గిరి, కొరాపుట్ జిల్లాలకు చెందిన ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇదే సమావేశంలో పాల్గొన్న సీఎల్పీ నాయకుడు రామ చంద్ర ఖడం కొరాపుట్ జిల్లా సమస్యలపై వినతి పత్రం సమరి ్పంచారు. కలెక్టర్ సత్యవాన్ మహాజన్ కొరాపుట్ సంప్రదాయ కళాఖండాలతో గవర్నర్‌ని సత్కరిం చారు. బ్రిటిష్ కాలం నుంచి వస్తున్న గవర్నర్ పర్య టన సంప్రదాయాలు పక్కన పెట్టి ఆయన ప్రతి ప్రజా విజ్ఞప్తిని స్వీకరించారు. మీడియా సమావేశం ప్రారంభ సమయంలో చినుకులు పడడంతో పాత్రికేయుల ఇబ్బంది పడడం చూసి వెంటనే సమావేశం నిలిపి వేయించారు. తనతో వారిని కాన్ఫరెన్స్ హాల్ లోనికి తీసుకొని వెళ్లి సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎమ్మెల్యేలు పవిత్ర శాంత, రుపుధర్ బోత్ర, రాంచంద్ర ఖడం, రఘురాం మచ్చో, డీఐజీ కన్వర్ విశాల్ సింగ్, ఎస్పీ రోహిత్ వర్మ, జయపూర్ సబ్ కలెక్టర్ ఆకవరం సస్యా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గవర్నర్‌ను కళా ఖండంతో గౌరవిస్తున్న కలెక్టర్ సత్యవాన్



కొరాపుట్,మల్కన్ గిరి జిల్లాల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న గవర్నర్



సమీక్షకి హాజరైన ఇరు జిల్లాల అధికారులు

తండ్రిని చంపారనే అనుమానంతో..



పోలీసులు అరెస్టు చేసిన నిందితులు హరిశ్చంద్ర, భీమ భూమియ

జయపురం: తమ తండ్రిని హత్య చేశాడన్న అను మానంతో నిందితునిగా భావిస్తున్న వ్యక్తిని ముగ్గురు హత్య చేశారు. ఈ సంఘటన జయపురం సబ్‌డివిజన్ బొయిపరిగుడ సమితి దొండాబడి గ్రామంలో జరిగింది. పోలీసుల వివరణ ప్రకారం.. ఆగస్టు 4న ధన భూమియ అనే వ్యక్తి మృతదేహం దొండాబడి గ్రామ బీఎస్ఎఫ్ క్యాంపు సమీపంలో కనిపించింది. బొయిపరిగుడ పోలీసులు కేసు నమోదు చేసి మతపాడియగుడ గ్రామంలో మోతీ దొలాయి అనే వ్యక్తిని అరెస్టు చేశారు. ధన భూమి యకు ముగ్గురు కుమారులు హరిశ్చంద్ర భూమియ, సోమనాథ్ భూమియ, భీమ భూమియ అనే ముగ్గురు కుమారులు ఉన్నారు. తమ తండ్రి హత్యలో దొండాబడి గ్రామానికి చెందిన సమరు పూజారి హస్తం ఉందని వారు అనుమానించారు. తండ్రి హత్యకు బదులు తీర్చుకోవాలని భావిం చారు. గత నెల 29న హరిశ్చంద్ర, సోమనాథ్‌లు సమరు పూజారిని పట్టుకుని గొడ్డలితో నరికేశారు. అయినా కొన ఊపిరి ఉండడంతో అతడిని తీసుకెళ్లి ఏడు కిలోమీటర్ల దూరంలో ఉన్న అడవిలో పడే శారు. ఇంకా జీవించి ఉండడంతో కొట్టి చంపేశారు. ఆ తర్వాతి రోజు మృతదేహాన్ని రాళ్ల గుట్టల మధ్యన పాతి పెట్టారు. అయితే సమరు పూజారి కనిపిం చడం లేదని అతడి కుమారుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పైన పేర్కొన్న ముగ్గురిపై అతడు అనుమానం వ్యక్తం చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మంగళ వారం అడవిలో కంపు కొడుతున్న మృతదేహం కొం దరికి కనిపించింది. వెంటనే వారు బొయిపరిగుడ పోలీసులకు తెలియజేశారు. బొయిపరిగుడ పోలీసు అధికారి డొంబురు దొర బడ్రియ తన సిబ్బందితో అక్కడకు చేరుకున్నారు. గోతిలో పాతిపెట్టిన మృత దేహాన్ని తీసి ఆ మృతదేహం సమరు పూజారి(45) దిగా గుర్తించారు. ఘటనలో పోలీసులు హరిశ్చంద్ర భూమియ, భీమ భూమియలను అరెస్టు చేశారు. మూడో వ్యక్తి పరారీలో ఉన్నాడని తెలిపారు.

చంద్రగిరిలో బీజేడీ సమావేశం



చంద్రగిరి ఎంటీసీఎస్ బంగ్లా వద్ద బీజేడీ పార్టీ నాయకులు, ఎమ్మెల్యే రూపేష్ పాణిగ్రాహి



టిబెటియన్ బంగ్లాలో బీజేడీ పార్టీ కార్యకర్తల సమావేశం

పర్లాకిమిడి: జిల్లాలో మోహన బ్లాక్ చంద్రగిరి టిబె టియన్ ఎంటీసీఎస్ బంగళాలో గురువారం బిజూ జనతా దళ్ పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావే శానికి బీజేడీ జిల్లా అధ్యక్షుడు ప్రదీప్ నాయక్ అధ్య క్షత వహించగా, పర్లాకిమిడి ఎమ్మెల్యే రూపేష్ పాణిగ్రాహి అతిథిగా విచ్చేశారు. మోహన బ్లాక్‌లో విద్య, ఆరోగ్యం, ఎన్ఆర్‌జీఎస్, ఉపాధి పనుల అమలుపై ముఖ్యంగా చర్చించారు. గత ప్రభుత్వం లో ఉపాధి పనులు ఏడాదికి 300 రోజులు కల్పిం చగా, ప్రభుత్వం మారిన తర్వాత వంద రోజులుకు కుదించినట్టు ఎమ్మెల్యే రూపేష్ పాణిగ్రాహి అన్నారు. దీనిపై ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని బీజేడీ పార్టీ అధ్యక్షులు ప్రదీప్ నాయక్ అన్నారు. సమావేశానికి బిజేడీ మాజీ అధ్యక్షులు జగబంధు దాస్, ఇతర పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సైబర్ ఉచ్చులో మహిళ

- బ్యాంక్ ఖాతా నుంచి రూ.1.92 లక్షలు మాయం



వివరాలు తెలుపుతున్న బాధితురాలి భర్త రాజు సాహు

రాయగడ: సైబర్ ఉచ్చులో ఒక మహిళ చిక్కుకొని తన బ్యాంక్ అకౌంట్‌లో ఉన్న రూ.1.92 లక్షలను పోగొట్టుకున్న ఘటన జిల్లాలోని టికిరి పోలీ స్‌స్టేషన్ పరిధి ఉపారొ కొటింగ గ్రామంలో చోటుచేసుకుంది. దీంతో ఆమె తన భర్తతో కలిసి ఎస్పీ కార్యాలయంలో గురువారం ఫిర్యాదు చేసింది. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన రాజు సాహు అనే వ్యక్తి భార్య సునేమా సాహు సెల్‌ఫోన్‌కు ఈనెల 2వ తేదీన ఆర్టీవో.ఏపీకే ఫైల్ మెసేజ్ ద్వారా వచ్చింది. దీంతో ఆమె ఆ యాప్‌ను డౌన్‌లోడ్ చేసింది. వెంటనే కొంత సమయం తర్వాత ఎటువంటి ఓటీపీ లేకుండా యాప్ ద్వారా అకౌంట్ నుంచి ఏడు పర్యాయాలు రూ.1.92 లక్షలను సైబర్ నేర గాళ్లు విత్ డ్రా చేశారు. ఐసీఐసీఐ బ్యాంకు ఖాతా నుంచి తన సొమ్ము కనిపించకపోవడంతో సంబ ధిత బ్యాంకు శాఖ అధికారులతో సంప్రదించిం ది. దీనిపై తమకు ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేయడంతో పాటు కొరాపుట్‌లోని సైబర్ సెల్‌ను ఆశ్రయించాల్సిందిగా సూచించారు. కొరాపుట్‌లోని సైబర్ సెల్‌ను ఆశ్రయించి తమ గోడును వినిపించి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. రోజులు గడుస్తున్నా ఎటువంటి ఫలితం లేకపోవడంతో బాధితులు ఎస్పీ స్వాతి ఎస్.కుమార్‌ను కలిసి ఫిర్యాదు చేశారు.

సచ్చిదానందకు బిషప్‌గా పదోన్నతి



బిషప్‌గా అభిషేకం పొందుతున్న సచ్చిదానంద

జయపురం: ఎలోహిమ్ క్రిస్టియన్ చర్చ్ జయ పురం వారు గురువారం సచ్చిదానందకు పదోన్నతి కల్పిస్తూ బిషప్‌గా నియమించి పవిత్ర అభిషేకం నిర్వహించారు. ఎలోహిమ్ బెలియవర్స్ చర్చిలో ఆయన అందించిన సేవ లపై గురుత్పూర్ణ సమావేశం నిర్వహించి చర్చించారు. ఈ సందర్భంగా సచ్చిదానందను సత్కరించారు. సమావేశంలో బిషప్ డాక్టర్ రాజకిశోర్ దిగాల్, బిషప్ డాక్టర్ దిలీప్ కుమార్ బల్, బిషప్ ప్రతాప్ ప్రధాన్, బిషప్ అమసాన్ మల్లిక్, బిషన్ ప్రభాష్ చంద్ర గోండ్, బిషప్ రాజేష్ పాత్ర, బిషప్ జయ మహంతి, బిషప్ కృ ష్ణదాస్ నాగ్, బిషప్ సందీప్ బిశ్వాసీ తదిత రులు పాల్గొన్నారు.

అన్నదాతల నిరసన



జిల్లా వ్యవసాయ శాఖ వద్ద రైతు సంఘం నాయకులు, సభ్యులు

పర్లాకిమిడి: గజపతి జిల్లాలో రైతుల వద్ద కొను గోలు చేసిన వరి విత్తనాలకు ఇప్పటివరకూ ప్రభుత్వం ఇన్‌పుట్ బోనస్ డబ్బులు ఇవ్వనం దుకు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ నెల 13న రైతులంతా కలిసి ఛలో భువనేశ్వర్ నినాదంతో రాజధానికి వెళ్లి ఎండీ ఒడిషా సీడ్ కార్పొరేషన్‌ను కలిసి తమ విన్నవించామని గజపతి జిల్లా కృషక్ సంఘం అధ్యక్షులు సూర్యనారాయణ పట్నాయిక్ గురువారం జిల్లా వ్యవసాయ శాఖ విత్తన విక్రయ కేంద్రం వద్ద తెలియజేశారు. సుమారు జిల్లా 40మంది రైతులకు ఇన్‌పుడ్ బోనస్ అందలేదని తెలియజేశారు.

యువకుడి ఆత్మహత్య

మల్కన్‌గిరి : మల్కన్‌గిరి జిల్లా కలిమెల సమితి మోటు పోలీసుస్టేషన్ పరిధిలో పుసుగూధ పం చాయితీ మురళీగూధ గ్రామానికి చెందిన జీతు పోడియమి (19) గురువారం అడవిలో ఓ చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. జీతు బుధవారం సాయంత్రం ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. రాత్రి పది గంటలైనా ఇంటికి రాలేదు. గ్రామమంతా వెతికినా ఎక్కడా కనిపించలేదు. ఏం జరిగిందో గానీ గురువారం మధ్యాహ్నం అడవిలో ఖాళీ స్థలంలో ఉన్న చెట్టుకు వేలాడుతూ కనిపిం చాడు. దీంతో వారు గ్రామానికి వచ్చి జీతు తం డ్రికి, పోలీసులకు విషయం చెప్పారు. ఐఐసీ అర్జున్ కోమారోతన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరు కున్నారు. కుమారుడి మృతదేహం చూసిన తల్లిదం డ్రులు తన బిడ్డను ఎవరో చంపేశారని అనుమానం వ్యక్తం చేశారు. పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని కలిమెల ఆరోగ్య కేంద్రానికి తరలిం చారు.

ఘనంగా జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం



అటవీ అమరవీరుల స్థూపం వద్ద డీఎఫ్ఓ.నాగరాజు, ఇతర అటవీ సిబ్బంది



జిల్లా అటవీ డివిజనల్ కార్యాలయంలో జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం సందర్భంగా మౌనం పాటిస్తున్న అటవీ అధికారులు, సిబ్బంది

పర్లాకిమిడి:

పర్లాకిమిడి జిల్లా అటవీశాఖ డివిజనల్ కార్యాలయం ఆవరణలో గురువారం జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అటవీ శాఖ అధికారి కె.నాగరాజు విచ్చేసి అటవీ అమరవీరుల స్థూపానికి జ్యోతిని వెలిగించి, పూలమాలలు వేశారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అటవీ శాఖ సిబ్బందికి నివాళులర్పించారు. ఆయ నతో పాటు ఏసీఎఫ్ అరుణ్ కుమార్ సాహు, ఏసీ ఎఫ్ షైనీశ్రీ దాస్, దేవగిరి, మహేంద్రగిరి, చంద్ర గిరి అటవీ సిబ్బంది పాల్గొని నివాళులు అర్పించి రెండు నిమిషాలు మౌనం వహించారు. తదనం తరం జాతీయ గీతం ఆలపించారు. ఈ సందర్భం గా డీఎఫ్ఓ నాగరాజు మాట్లాడుతూ, కర్తవ్య నిర్వ హణలో అటవీ సంపద, వన్యమృగాలను కాపా డతానని సిబ్బందితో ప్రమాణం చేయించారు.

క్లుప్తంగా

హెల్త్ కోర్సుల్లో ప్రవేశాలకు ఆహ్వానం

ఎచ్చెర్ల : బొల్లినేని మెడ్ స్కిల్స్ (జెమ్స్ రాగోలు)తో సంయుక్తంగా నిర్వహిస్తున్న హెల్త్ సంబంధిత కోర్సుల్లో 2025–26 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు ఎచ్చెర్లలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డాక్టర్ బి.ఆర్.ఏ.యూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.అనూరాధ గురువారం తెలిపారు. మాస్టర్ ఆఫ్ హెల్త్ కేర్ అడ్మినిస్ట్రేటివ్ (రెండేళ్లు, 40సీట్లు), పీజీ డిప్లొమా ఇన్ మెడికల్ రికార్డ్స్ అండ్ హెల్త్ ఇన్ఫర్మేషన్(ఏడాది–40సీట్లు) కోర్సుల్లో ప్రవేశాలు పొందవచ్చని పేర్కొన్నారు. ఎంబీబీఎస్, బీడీఎస్, బీఎస్సీ (జనరల్), బీఫార్మసీ, బీఎస్సీ (నర్సింగ్), బీహెచ్ఎంఎస్ లేదా బీఏఎంఎస్, బీఏ, బీకాం కోర్సులు పూర్తిచేసిన 20 నుంచి 35 ఏళ్ల వారు అర్హులని తెలిపారు. ఈ నెల 30లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

వాల్తేర్ ఏడీఆర్ఎంగా రామారావు


కె.రామారావు

సోంపేట: ఎర్ర ముక్కాం గ్రామానికి చెందిన కుందు రామారావు వాల్తేరు డివిజన్ ఏడీఆర్ఎంగా పదోన్నతి పొందారు. ఈయన ప్రస్తుతం గుంటూరు విజయవాడ దక్షిణ మధ్యరైల్వేలో డిప్యూటీ చీఫ్ ఇంజినీర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. తాజాగా ఏడీఆర్ఎంగా పదోన్నతి పొందడంతో గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక రైల్వేస్టేషన్ల ఆధునీకరణలో భాగస్వామ్యం అయ్యానని, రైల్వేబోర్డు తరఫున బుల్లెట్ ప్రూఫ్ రైల్ అధ్యయనం కోసం జపాన్ సైతం వెళ్లానని చెప్పారు.

అప్పారావు నేత్రాలు సజీవం


అంధవరపు అప్పారావు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని గుడివీధిలో నివాసముంటున్న అంధవరపు అప్పారావు (93) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. ఆయన మరణానంతరం నేత్రాలు ఇతరులకు ఉపయోగపడాలనే ఉద్దేశంతో కుటుంబసభ్యులు ఎ.రామరాజు, నాగేశ్వరరావులు నేత్రాలను దానం చేసేందుకు ముందుకువచ్చారు. విషయం కె.సత్యనారాయణ ద్వారా రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావుకు తెలియజేయగా, నేత్ర సేకరణ కేంద్రం టెక్నికల్ ఇన్‌చార్జి సుజాత, నంది ఉమాశంకర్‌లు చేరుకుని అప్పారావు కార్నియాలను సేకరించారు. నేత్రదానం చేయాలనుకునేవారు 7842699321 నంబరుకు సంప్రదించాలని రెడ్‌క్రాస్ చైర్మన్ జగన్మోహనరావు, సభ్యులు దుర్గాశ్రీనివాస్ కోరారు.

వైఎస్సార్‌సీపీ ఎస్సీ విభాగం జిల్లా కమిటీ నియామకం

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): వైఎస్సార్‌సీపీ ఎస్సీ విభాగం జిల్లా కమిటీని నియమిస్తూ కేంద్ర పార్టీ కార్యాలయం నుంచి పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉపాధ్యక్షులుగా సతివాడ రామినాయుడు(నరసన్నపేట), జడ్యాడ జయరామ్(టెక్కలి), ప్రధాన కార్యదర్శులుగా నీలాపు ముకుందరావు(శ్రీకాకుళం), మురమండల ఉమాశంకర్(ఆమదాలవలస), బలగ గోవిందరావు(పాతపట్నం), మీసాల సురేష్‌బాబు(పలాస), నూతనపాటి బాబూరావు(ఇచ్ఛాపురం), కార్యదర్శులుగా కోటిపల్లి శ్రీనివాసరావు(నరసన్నపేట), గొండీల సుజాతకుమారి(టెక్కలి), కుందేశీ ప్రియ(ఇచ్ఛాపురం), కంఠ గోవిందరావు(ఆమదాలవలస), కలగాటి జాన్(ఆమదాలవలస), పంకు మోహనరావు(పాతపట్నం), బెలమాన జీవన్‌రావు(పలాస), వడ్డి జీవకుమార్(ఎచ్చెర్ల), ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ముచ్చ జగన్(శ్రీకాకుళం), కుర్మాన జోషఫ్ (శ్రీకాకుళం), ఉంకిలి గోపాలకృష్ణ(నరసన్నపేట), అరమపల్లి రాము(నరసన్నపేట), కూరాకుల సుబ్బారావు(టెక్కలి), చల్ల అప్పలరాజు(టెక్కలి), ముద్దాడ ఈశ్వరరావు(ఆమదాలవలస), రావాడ వెంకటరావు(ఆమదాలవలస), గుడిబండ పోలయ్య(పాతపట్నం), రావాడ లక్ష్మీనారాయణ(పాతపట్నం), యలమల కృష్ణ(ఎచ్చెర్ల), లింగాల లక్ష్మణరావు(ఎచ్చెర్ల), జడ్యాడ దేవానంద(పలాస), పంకు దుర్యోధన(పలాస), లండ కృష్ణారావు(ఇచ్ఛాపురం), కొప్పల హేమంత్‌కుమార్(ఇచ్ఛాపురం)లను నియమించారు.

'ఎరువుల సమస్యలు పరిష్కరించాలి'

శ్రీకాకుళం పాతబస్టాండ్: రైతుల ఎరువుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వ్యవసాయ అధికారులను కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. గురువారం నిర్వహించిన డయల్ యువర్ కలెక్టర్‌లో పలువురు రైతులు తమ సమస్యలను వివరించారు. వాటిని సంబంధిత మండల వ్యవసాయాధికారులకు చేరవేస్తూ వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఎచ్చెర్ల మండలం కేశవరావుపేట గ్రామానికి చెందిన చంద్రరావు, ఎచ్చెర్ల మండలం ధర్మవరం గ్రామానికి చెందిన కొండబాబు, గార మండలం తండ్యాలపేట గ్రామానికి చెందిన గొల్ల భాస్కరరావు, కోటబొమ్మాళి మండలం హరిశ్చంద్రపురం గ్రామానికి చెందిన పి.గజపతిరావుతో పాటు పలువురు డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో ఫోన్‌లో నేరుగా కలెక్టర్‌తో మాట్లాడి సమస్యలు చెప్పారు. ఎవరికైనా సమస్యలు ఉంటే 08942222565, 08942222648 నంబర్లకు కాల్ చేయాలని కలెక్టర్ తెలిపారు.

బకాయిల చెల్లింపుల్లో జాప్యం..
చేనేతకు శాపం

- ఆప్కో బకాయిలు రూ.1.23 కోట్లు


పొందూరులోని సాయిబాబా చేనేత సహకారం సంఘం

పొందూరు : జిల్లాలోని చేనేత సహకార సంఘాలకు ఆప్కో చెల్లించాల్సిన బకాయిలు విడుదల కాకపోవడంతో చేనేత సొసైటీలతో పాటు కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా సహకారం సంఘాల నిర్వహణ కష్టతరమవుతోంది. దీంతో సొసైటీలపై ఆధారపడిన చేనేత కుటుంబాలకు సకాలంలో అందాల్సిన మజూరీ డబ్బులు చెల్లించకపోవడంతో ఆర్థిక ఇబ్బందుల్లో పడుతున్నారు. జిల్లాలో 36 చేనేత సహకార సంఘాలు ఉన్నాయి. వీటిలో సుమారు 20 వరకు మాత్రమే పనిచేస్తున్నాయి. ఈ చేనేత సహకార సంఘాలన్నీ వస్త్రాలను తయారు చేసి ఆప్కోకు విక్రయిస్తున్నాయి. ప్రస్తుతం ఆప్కో 14 సహకార సంఘాలకు చెల్లింపులు చేయాల్సి ఉంది. ఆప్కో ఇచ్చిన ఆర్డర్ల మేరకు సాధారణ, ఇతర రకాల వస్త్రాలు తయారవుతున్నాయి. సహకార సంఘాలు ఇచ్చిన వస్త్రాలకు ఎప్పటికప్పుడు చెల్లింపులు చేపట్టాల్సిన ఆప్కో జాప్యం చేయడంతో ఆర్థిక ఇబ్బందులు తప్పడం లేదు. లాభాల్లో ఉన్న సొసైటీలు సైతం బకాయి సొమ్ములు రాకపోవడంతో ఇబ్బందులు పాలవుతున్నాయి.

బకాయిలు ఇలా..

ఆప్కో బకాయిలు సకాలంలో చెల్లించకపోవడంతో జిల్లాలోని సహకార సంఘాలు అప్పులు చేయాల్సిన


మగ్గం నేస్తున్న కార్మికులు

పరిస్థితి నెలకొంది. సుమారు ఏడాది నుంచి బకాయిలు చెల్లించాల్సి ఉంది. శ్రీకాకుళం జిల్లా పరిధిలోని శ్రీకాకుళం డివిజన్, విజయనగరం జిల్లాలోని రాజాం డివిజన్ పరిధిలో రూ.1.23 కోట్లు బకాయిలు అందాల్సి ఉంది. పొందూరు సాయిబాబా సొసైటీకి రూ.17 లక్షలు, అంపోలు అగస్త్యేశ్వర సహకార సంఘానికి రూ.18 లక్షలు, లావేరులో సహకార సంఘానికి రూ.19 లక్షలు, తోలాపిలో గౌరీశంకర చేనేత సహకార సంఘానికి రూ.లక్ష, అక్కుపేట సంఘానికి రూ. 2 లక్షలు, సోంపేట సంఘానికి రూ.లక్ష, పెనుబాక విశ్వేశ్వర చేనేత సహకార సంఘానికి రూ.18 లక్షలు, రాజాం శ్రీమల్లికార్జున వీవర్స్ సొసైటీకి రూ.17 లక్షలు, సురవరం సంఘానికి రూ.79 వేలు, మామిడిపల్లి సంఘానికి రూ.76 వేలు, పాలకొండ సంఘానికి రూ.7 లక్షలు, బైరిసారంగిపురంలో సంఘానికి రూ.11 వేలు బకాయిలు అందాల్సి ఉంది.

> **చర్యలు తీసుకుంటున్నాం**
>
> జిల్లాలో చేనేత సహకార సంఘాలకు బకాయిలు చెల్లించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. రెండు రోజుల్లో సొసైటీలకు సంబంధించిన ఖాతాల్లో ఆ మొత్తాలను జమ చేయనున్నారు.
>
> – టి.జనార్ధన, ఆప్కో ఇన్‌చార్జి డీఎం, శ్రీకాకుళం

హత్య చేసి.. బంగారం తాకట్టుపెట్టి..

- వీడిన చంద్రయ్యపేట మహిళ మృతి కేసు మిస్టరీ
- నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు


పోలీస్‌స్టేషన్‌లో నిందితుడిని ప్రవేశపెట్టి విలేకరులతో మాట్లాడుతున్న డీఎస్పీ వివేకానంద

ఆమదాలవలస : పట్టణంలోని చంద్రయ్యపేటలో ఆగస్టు 30న జరిగిన మహిళ అనుమానాస్పద మృతి కేసు మిస్టరీ ఎట్టకేలకు వీడింది. పోలీసులు చాకచక్యంగా విచారణ జరిపి హత్య కేసుగా నిర్ధారించి నిందితుడిని అరెస్టు చేశారు. ఈ మేరకు గురువారం ఆమదాలవలస పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ సీహెచ్ వివేకానంద విలేకరులకు వివరాలు వెల్లడించారు. చంద్రయ్యపేటకు చెందిన సీపాన రమణమ్మ (45)కు సరుబుజ్జిలి మండలం సరుబుజ్జిలి పంచాయతీ నందికొండ కాలనీకి చెందిన అడపాక నవీన్‌తో పరిచయం ఉంది. నవీన్ తరచూ ఆమె ఇంటికి వెళుతూ ఉండేవాడు. ఆగస్టు 30న ఓ యువతిని తీసుకొని రమణమ్మ ఇంటికి వెళ్లాడు. ఆమెను పంపించేసిన తర్వాత రమణమ్మను కూడా బలవంతం చేయగా అందుకు నిరాకరించింది. కోపోద్రిక్తుడైన నవీన్ రమణమ్మ గొంతు నులిమి హత్య చేశాడు. అనంతరం ఆమె ఇంట్లో ఉన్న 98 గ్రాముల బంగారం, 360 గ్రాముల వెండి, రూ.20 వేల నగదు దోచుకుని పారిపోయాడు. కొంత బంగారాన్ని ముత్తూట్ ఫైనాన్స్‌లో తాకట్టు పెట్టి రూ.3 లక్షలు తీసుకొని హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో జల్సాలు చేశాడు. మిగతా బంగారం, వెండిని తన ఇంట్లోనే దాచిపెట్టాడు. మరోవైపు, పోలీసులు రమణమ్మ మృతదేహానికి పోస్ట్‌మార్టం చేయగా ఊపిరి ఆడకపోవడంతో చనిపోయిందని వైద్యులు నిర్ధారించడంతో ఆ దిశగా దర్యాప్తు చేపట్టారు. రమణమ్మ మొబైల్ కాల్ డేటా ఆధారంగా నవీన్ కోసం గాలించగా ఆ విషయం నిందితుడికి తెలిసి సరుబుజ్జిలి రెవెన్యూ అధికారి వద్ద లొంగిపోయాడు. ముత్తూట్ ఫైనాన్స్‌లో ఉన్న బంగారం, నిందితుడి ఇంటి వద్ద ఉన్న ఆభరణాలు, నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచి రిమాండ్‌కు తరలించారు. కేసు దర్యాప్తులో చాకచక్యంగా వ్యవహరించి నిందితుడిని పట్టుకున్న సీఐ సత్యనారాయణ, ఎస్ఐ బాలరాజు, సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి


మృతి చెందిన రమేష్

మందస: బుడార్సింగి పంచాయతీ కొరడాలు గ్రామానికి చెందిన సీర రమేష్(35) గురువారం తన ఇంట్లో టేబుల్ ఫ్యాన్ రిపేర్ చేస్తుండగా విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. దీంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. మందస ఎస్ఐ కె.కృష్ణప్రసాద్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

యువకుడు ఆత్మహత్య


రామకృష్ణ(ఫైల్)

ఎచ్చెర్ల : ఇబ్రహీంబాద్ గ్రామానికి చెందిన సీపాన రామకృష్ణ (27) అలియాస్ రాకీ అనే యువకుడు గురువారం ఆత్మహత్య చేసుకున్నాడు. ఎచ్చెర్ల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇంటర్ వరకు చదివిన రామకృష్ణ శ్రీకాకుళంలోని ఓ ప్రైవేటు సంస్థ వద్ద సెక్యూరిటీ గార్డు ఉద్యోగం చేస్తున్నాడు. కుటుంబ సభ్యులు ఇంట్లో లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకున్నారు. తల్లి లక్ష్మీ వ్యవసాయ పనుల నుంచి తిరిగి ఇంటికి వచ్చే సమయానికి కుమారుడు ఫ్యాన్‌కు వేలాడుతూ విగతజీవిగా కనిపించడంతో బోరున విలపించింది. రామకృష్ణ తండ్రి జగన్నాథం పదిహేనేళ్ల క్రితం నుంచి ఇంటినుంచి వెళ్లిపోయి తిరిగి రాలేదు. తల్లి అన్నీ తానై కుటుంబాన్ని నెట్టుకొస్తోంది. రామకృష్ణ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్‌కు తరలించారు. ఎచ్చెర్ల ఎస్సై వి.సందీప్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జాతీయ లోక్ అదాలత్ రేపు


ఎస్పీ మహేశ్వరరెడ్డితో మాట్లాడుతున్న జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా

శ్రీకాకుళం పాతబస్టాండ్: జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీ అయ్యేలా చూడాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జునైద్ అహ్మద్ మౌలానా సూచించారు. ఈ సందర్భంగా ఆయన గురువారం ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. 13న జరగనున్న అదాలత్‌లో రాజీకి అనువైన క్రిమినల్, సివిల్, మోటారు ప్రమాదాలు, ప్రీ లిటిగేషన్ కేసులను ఇరు పక్షాల అంగీకారంతో పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. కక్షిదారులు ఎలాంటి విభేదాలు లేకుండా సఖ్యతతో సమస్యలను ముగించుకోవాలని సూచించారు. భావోద్వేగాలకు లోనుకాకుండా, సత్ప్రవర్తనతో ముందుకు సాగాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా న్యాయస్థానాల్లో ఈ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని, అందువల్ల ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జడ్జి కోరారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.హరిబాబు కూడా ఉన్నారు.

ధర్మాన సావిత్రమ్మకు నివాళులు


హరిప్రియ సిస్టర్స్ శాస్త్రీయ సంగీత కచేరి


కార్యక్రమానికి హాజరైన ధర్మాన కుటుంబ సభ్యులు, అభిమానులు

శ్రీకాకుళం రూరల్/పోలాకి: ధర్మాన సోదరుల మాతృమూర్తి ధర్మాన సావిత్రమ్మ 13వ వర్ధంతి కార్యక్రమం పెదపాడు పరిధిలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో గురువారం నిర్వహించారు. సావిత్రమ్మ చిత్రపటం వద్ద కుటుంబ సభ్యులు నివాళులు అర్పించారు. అనంతరం షణ్ముఖప్రియ, హరిప్రియ సిస్టర్స్ శాస్త్రీయ సంగీత కచేరి నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు, మాజీ డిప్యూటీ సీఎం, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్, ఎమ్మెల్సీలు పాలవలస విక్రాంత్, నర్తు రామారావు, జిల్లా పరిషత్ చైర్మన్ పిరియా విజయ, వైఎస్సార్ సీపీ యువనాయకులు ధర్మాన రామ్మనోహర్‌నాయుడు, మాజీ ఎమ్మెల్యేలు కంబాల జోగులు, గుండ లక్ష్మీదేవి తదితరులు న్నారు. అంతకుముందు పోలాకి మండలం మబగాంలోని ధర్మాన సావిత్రమ్మ స్మృతివనంలో సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు. కుమారులు కృష్ణదాస్, ప్రసాదరావు, రాందాస్, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

క్వాంటమ్ టెక్నాలజీలో గ్లోబల్ గుర్తింపు


విద్యార్థులను అభినందిస్తున్న ట్రిపుల్ ఐటీ అధికారులు

ఎచ్చెర్ల : ఆర్‌జీయూకేటీ ట్రిపుల్ ఐటీ విద్యార్థులకు క్వాంటమ్ టెక్నాలజీలో గ్లోబల్ గుర్తింపు లభించింది. ఐబీఎం క్వాంటమ్ ప్రపంచ స్థాయిలో గుర్తింపునిచ్చి క్విస్కిట్‌ఫాల్ ఫెస్ట్–2025 నిర్వహించేందుకు శ్రీకాకుళం ట్రిపుల్‌ఐటీని ఎంపిక చేసింది. ఈ మేరకు డైరెక్టర్ కేవీజీడీ బాలాజీ గురువారం విలేకరులకు వివరాలు వెల్లడించారు. ప్రపంచ వ్యాప్తంగా 1,300 విశ్వవిద్యాలయాల నుంచి కేవలం 55 వర్సిటీలు మాత్రమే ఈ ప్రతిష్టాత్మక జాబితాలో చోటు దక్కించుకున్నాయని చెప్పారు. యేల్ యూనివర్సిటీ, యూసీఎల్ఏ, ఐఐటీ మద్రాస్ వంటి ప్రముఖ విద్యా సంస్థలతో పాటు ఆంధ్రప్రదేశ్ తరఫున ఆర్‌జీయూకేటీ ఐఐఐటీ శ్రీకాకుళం ఎంపిక కావడం గర్వకారణమన్నారు. ఫెస్ట్ నిర్వహణ బృందంగా కటం నిఖిల్‌తేజ, కాశిం, వాలి, దుదేకుల ప్రవీణ్‌కుమార్, చెరుకూరి జాన్‌బాబు, చదువుల గుణశ్రీ కిమ్మిడి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను అడ్మినిస్ట్రేటివ్ అధికారి డాక్టర్ మునిరామకృష్ణ, అకడమిక్స్ డీన్ డాక్టర్ శివరామకృష్ణ, స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ డాక్టర్ గేదెల రవి, ఫైనాన్స్ అధికారి డాక్టర్ వాసు, హెచ్‌ఓడీ రమేష్‌బాబు, పీఆర్‌వో షణ్ముఖరావు తదితరులు అభినందించారు.

ఎస్సీ జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు పెంచాలి


నిరసన వ్యక్తం చేస్తున్న దళిత సంఘాల నేతలు

శ్రీకాకుళం/శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ) : పెరిగిన ఎస్సీ జనాభాకి అనుగుణంగా రిజర్వేషన్లను 20 శాతానికి పెంచాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణతో మాల, రెల్లి, అనుబంధ కులాల వారికి తీవ్ర అన్యాయం జరుగుతున్నందున ప్రభుత్వాలు పునరాలోచన చేయాలని కోరారు. క్రిమిలేయర్ రద్దు చేయాలని, ప్రైవేటు రంగాల్లోనూ ఎస్సీ రిజర్వేషన్ అమలు చేయాలని, దళిత క్రైస్తవులకు రిజర్వేషన్ వర్తింపజేయాలన్నారు. ఈ మేరకు ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి, ఎస్సీ, ఎస్టీ దళిత సంఘాల జేఏసీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా శాఖల ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ, క్రిమిలేయర్కు వ్యతిరేకంగా శ్రీకాకుళం నగరంలో పాదయాత్ర చేపట్టారు. కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకూ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర పేరుతో చేపట్టిన ఈ పాదయాత్ర శ్రీకాకుళం నగరంలోని ఏడురోడ్ల జంక్షన్ నుంచి అంబేద్కర్ జంక్షన్ వరకూ కొనసాగింది. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర నాయకులు తొల్లిబిల్లి అశోక్‌బాబు, డాక్టర్ చెన్నకేశవులు తదితరులు అంబేద్కర్ జంక్షన్ వద్ద రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల అర్పించారు. కార్యక్రమంలో అంబేద్కర్స్ ఇండియా మిషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తైక్వాండో శ్రీను, జిల్లా దళిత సంఘాల జేఏసీ నేతలు కళ్లేపల్లి రామ్‌గోపాల్, బడియా కామరాజు, కంఠ వేణు, ముంజేటి కృష్ణ, యజ్జల గురుమూర్తి, పొన్నాడ రుషి, దళిత ఉద్యోగుల సంఘ నేతలు ఆర్.వేణుగోపాల్, బోనెల రమేష్ , చల్లా రామారావు, న్యాయవాదులు మురళీకృష్ణ, జె.శ్రీనివాసరావు, పురుషోత్తం రాంబాబు, యడ్ల జానకి, నేతల అప్పారావు, సుంకు రమణ, పెయ్యల చంటి, అరుబారిక రాజు, లక్ష్మణ, రాము, సూర్యనారాయణ, బుడుమూరు రామారావు, పంకు మహేష్, పంకు మురళీ, అబ్బాస్, శంకర్ , భాస్కరరావు, లింగాల మల్లేశరి, శీర రాజేశ్వరి, హారతి పాల్గొన్నారు.

17న నిరుద్యోగుల ఆవేదన సదస్సు


పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఏఐవైఎఫ్ నాయకులు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ నెల 17న విజయవాడలో నిర్వహించనున్న 'నిరుద్యోగుల ఆవేదన సదస్సు'ను విజయవంతం చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మొజ్జాడ యుగంధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం శ్రీకాకుళంలోని క్రాంతి భవన్‌లో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వశాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, ఎన్నికల హామీ మేరకు నిరుద్యోగ భృతి రూ.3 వేలు చెల్లించాలని, అమరావతి రాజధాని ప్రాంతాన్ని ఫ్రీ జోన్‌గా ప్రకటించి అన్ని ప్రాంతాలవారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, పరిశ్రమల్లో స్థానిక నిరుద్యోగ యువతకు 70 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ప్రభుత్వ విద్యాలయాల్లో ప్రొఫెసర్, అధ్యాపకులు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందితో పాటు లైబ్రరీ పోస్టులను భర్తీ చేయాలని, ఎస్సీ ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను అన్ని విభాగాల్లోనూ భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. వలంటీర్లను కొనసాగిస్తూ విద్యార్హత ఆధారంగా ప్రభుత్వ ఉద్యోగాల్లో భర్తీకి అవకాశం కల్పించాలని, పేద నిరుద్యోగ యువతకు ఉచిత స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ టౌన్ కన్వీనర్ వేణు, ప్రతినిధులు రామోజీ, కిషోర్, భాస్కర్, మన్మథ, ప్రశాంత్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో ఉద్యోగ, ఉపాధ్యాయుల నిరసన


నరసన్నపేట తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు, ఉద్యోగులు

నరసన్నపేట: కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మెమో 57 ప్రకారం అర్హత కలిగిన ఉద్యోగులు, డీఎస్సీ–2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డీఎస్సీ–2003 ఫోరం జిల్లా కో కన్వీనర్ అంబటి లక్ష్మణ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు పాత తాలూకా కేంద్రం నరసన్నపేటలో శుక్రవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్ సత్యనారాయణకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాడాన రాజు, టి.జనార్దనరావు, రమణ, చిరంజీవి, వాసు, ఉమాశంకర్, సురేష్‌కుమార్, రజిని, రమేష్, లక్ష్మి, శాంతి, కమలకుమారి, రోజామణి,రామారావు, తవుడు, వాసుదేవరావు, తాతన్నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పాముకాటుతో ఇద్దరు మృతి


రమణమ్మ(ఫైల్)

నరసన్నపేట: నడగాం పంచాయతీ శివరాంపురం గ్రామానికి చెందిన తోలాపి రమణమ్మ (50) పాముకాటుకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ నెల 5న ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో రాత్రి 11 గంటల సమయంలో రమణమ్మకు పాము కరిచింది. కొద్ది సమయం గమనించిన రమణమ్మ కుటుంబ సభ్యులకు చెప్పడంతో నరసన్నపేటలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం శ్రీకాకుళం రిమ్స్‌కు తీసుకెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందింది. భర్త సూర్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నరసన్నపేట పోలీసులు కేసు నమోదు చేశారు. రమణమ్మకు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈమె మృతి పట్ల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లుకలాపు రవి, నడగాం సర్పంచ్ జల్ల శిల్పా మాధురి సంతాపం వ్యక్తం చేశారు.

బసవరాజుపేటలో..


అప్పలనాయుడు (ఫైల్)

హిరమండలం: ఎల్ఎన్‌పేట మండలం బసవరాజుపేటకు చెందిన వాన అప్పలనాయుడు (38) గురువారం పాముకాటుకు గురై మృతి చెందాడు. అప్పలనాయుడు గ్రామ సమీపంలోని పొలంలో ఎరువులు వేస్తుండగా పాముకాటు వేసింది. వెంటనే హిరమండలం పీహెచ్‌సీకి తీసుకువెళ్లి ప్రథమ చికిత్స చేశారు. మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. అప్పలనాయుడుకు భార్య కుమారి, కుమార్తెలు చేతన, చైతన్య ఉన్నారు.

గంజాయితో ఇద్దరు అరెస్టు


పట్టుబడిన నిందితులతో పోలీసులు

పలాస: ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులు పర్లాకిమిడి నుంచి బస్సులో గంజాయితో వచ్చి కాశీబుగ్గ బస్టాండ్‌లో బుధవారం దిగారు. అక్కడి నుంచి పలాస రైల్వే స్టేషన్‌కు వెళ్తుండగా కాశీబుగ్గ ఎస్ఐ నర్సింహమూర్తి అనుమానంతో తనిఖీ చేశారు. అందులో 10.815 కిలోల గంజాయిని గుర్తించడంతో వెంటనే అరెస్టు చేసి గంజాయిని సీజ్ చేసినట్లు కాశీబుగ్గ డీఎస్పీ వెంకట అప్పారావు గురువారం విలేకరులకు తెలియజేశారు. అరెస్టయిన వారిలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రం అల్లాపూర్‌కు చెందిన రోహిత్, ఉన్నా జిల్లాకు చెందిన నూర్ దీన్ ఉన్నారు. వీరు ఒడిశారాష్ట్రం బడగర్డ్ బిట్ కాలనీ చెందిన సుమన్ మానిక్ నుంచి గంజాయి తెచ్చారని చెప్పారు. విలేకరుల సమావేశంలో ఎస్ఐ నర్సింహమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ కార్యకర్తపై మార్కెట్ కమిటీ చైర్మన్ దాడి


గాయపడిన రాంబాబు

జలుమూరు: శ్రీముఖలింగంకు చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త చింతం రాంబాబుపై జలుమూరు మార్కెట్ కమిటీ చైర్మన్ తర్ర బలరాం, సోదరుడు కృష్ణ గురువారం దాడి చేసి గాయపరిచారు. బాధితుడు తెలిపిన వివరాలు ప్రకారం.. గతంలో రాంబాబు తన వీధిలో వైఎస్సార్‌సీపీ బ్యానర్ కట్టగా బలరాం తొలగించేందుకు ప్రయత్నించాడు. అప్పట్లో అది వివాదంగా మారింది. పాత కక్షల నేపథ్యంలో గురువారం శ్రీముఖలింగంలో వేరే గొడవ జరుగుతుండగా అదే చోటకు వచ్చి తనపై దాడి చేశారని, కర్రతో తలపై బలంగా కొట్టారని రాంబాబు ఆరోపించారు. దీనిపై జలుమూరు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అనంతరం బుడితి సీహెచ్‌సీలో చికిత్స తీసుకున్నానని పేర్కొన్నారు. జూలైలో ఇదే మార్కెట్ కమిటీ చైర్మన్ బలరాంతోపాటు మరి కొందరు సామాజిక కార్యకర్త, అర్చకుడు నాయుడుగారి రాజశేఖర్‌పై కూడా దాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. అప్పట్లో పోలీసులు సరిగా వ్యవహరించకపోవడంతో రాజశేఖర్ ఢిల్లీ వెళ్లి మానవ హక్కుల కమిషన్‌తో పాటు రాష్ట్రపతికి ఫిర్యాదు చేశారు. ఇది విచారణలో ఉండగా మళ్లీ ఈ గొడవ జరగడంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాంబాబు ఫిర్యాదుపై జలుమూరు ఎస్.ఐ అశోక్‌బాబు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

14న జిల్లాస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ ఎంపికలు

శ్రీకాకుళం న్యూకాలనీ: జిల్లా స్థాయి జూనియర్ అథ్లెటిక్స్ క్రీడాకారుల ఎంపికలను ఈ నెల 14న నిర్వహిస్తున్నట్టు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.మధుసూదనరావు, ఎం.సాంబమూర్తి తెలిపారు. జిల్లా కేంద్రంలోని కోడిరామ్మూర్తి స్టేడియం వేదికగా ఉదయం 9 గంటలకు మొదలవుతాయని చెప్పారు. ఎంపికైన క్రీడాకారులను ఈ నెల 27 నుంచి 29 వరకు ఏలూరు జిల్లా అల్లూరి సీతారామరాజు స్టేడియం వేదికగా జరిగే ఏపీ రాష్ట్రస్థాయి(అంతర్‌జిల్లాల) జూనియర్స్ బాలబాలికల అథ్లెటిక్స్ చాంపియన్స్ పోటీలకు పంపించనున్నట్టు పేర్కొన్నారు. అండర్–14, 16, 18, 20 విభాగాల్లో జరిగే ఈ ఎంపికలకు 2005 అక్టోబర్ 15 నుంచి 2013 అక్టోబర్ 14 మధ్య జన్మించిన వారు అర్హులని స్పష్టంచేశారు. వివరాలకు 8500271575 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

కొత్తమ్మ తల్లి ఉత్సవాలకు పటిష్ట భద్రత


కొత్తమ్మతల్లి ఉత్సవ ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎస్పీ మహేశ్వర రెడ్డి

టెక్కలి రూరల్: కోటబొమ్మాళి మండల కేంద్రంలో గల కొత్తమ్మ తల్లి అమ్మవారి ఉత్సవాలను ఈ నెల 23, 24, 25 తేదీల్లో ఘనంగా నిర్వహించనున్నారు. ఉత్సవాలకు పటిష్ట భద్రత ఏర్పాటు చేయనున్నట్లు ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి తెలిపారు. గురువారం అయన జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌తో కలసి అలయ ప్రాంగణం పరిశీలించారు. ఈ ప్రాంతంలో సీసీ కెమెరాలు, డ్రోన్‌లతో పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక స్థలం కేటాయించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో టెక్కలి ఆర్డీఓ కృష్ణమూర్తి, టెక్కలి డీఎస్పీ లక్ష్మణరావు, రెవెన్యూ అధికారులు, పోలీసులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా కళా ఉత్సవం పోటీలు

గార: వమరవల్లి డైట్‌లో జిల్లాస్థాయి కళా ఉత్సవం పోటీలు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. రెండు రోజుల పాటు జరగనున్న ఈ పోటీలను గురువారం సమగ్ర శిక్షా ఏపీసీ శశిభూషణరావు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఏపీసీ శశిభూషణ రావు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉండే ప్రతిభను వెలికితీసి వారిని ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రిన్సిపాల్ గౌరీశంకర్ మాట్లాడుతూ జిల్లాస్థాయి విజేతలను రాష్ట్రస్థాయి పోటీలకు పంపిస్తామన్నారు.

తొలిరోజు దాదాపు 40 మంది విద్యార్థులు పాల్గొన్నారు. గాత్ర సంగీతంలో వందరావు జెడ్పీహెచ్ఎస్ విద్యార్థి వెంకటేష్, వాయిద్య సంగీతంలో ముత్యాలపేట స్కూల్ విద్యార్థిని సీహెచ్ వర్షిణి, గ్రూప్ సాంగ్‌లో టెక్కలి ఎంజేపీ ప్రథమ బహుమతి సాధించారు. కార్యక్రమంలో తాడేల వెంకటరావు, డైట్ లెక్చరర్లు, పలు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

16 నుంచి రామతీర్థంలో పవిత్రోత్సవాలు

నెల్లిమర్ల రూరల్: పవిత్ర పుణ్యక్షేత్రం రామతీర్థం శ్రీ సీతారామస్వామి దేవస్థానంలో ఈ నెల 16 నుంచి పవిత్రోత్సవాలు నిర్వహిస్తున్నామని దేవస్థాన ఈవో వై.శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 16న విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం, పవిత్రోత్సవాలకు అంకురారోపణం చేస్తామన్నారు. 17న మంగళాశాసనం, తీర్థ గోష్ఠి, యాగశాలలో ప్రత్యేక హోమాలు జరుగుతాయన్నారు. అదే రోజు మధ్యాహ్నం అకల్మష హోమాలు, పవిత్ర శుద్ధి ఉంటుందని, 18న పారయణాలు, జపములు, హవనాలు, అష్ట కలశ స్నపన మహోత్సవం జరిపించి శ్రీరామచంద్రస్వామికి అర్చకులు పవిత్ర సమర్పణ చేస్తారన్నారు. ఈ నెల 23 నుంచి వచ్చే నెల 3వ తేదీ వరకు శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు జరుగుతాయని తెలిపారు.

ప్రారంభమైన కళా ఉత్సవ్ పోటీలు



కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

నెల్లిమర్ల: స్థానిక వేణుగోపాలపురంలో ప్రభుత్వ డైట్ కళాశాలలో కళా ఉత్సవ్–2025 జిల్లా స్థాయి పోటీలు గురువారం సందడిగా ప్రారంభమయ్యాయి. జిల్లాలోని వివిధ పాఠశాలలు, జూనియర్ కళాశాలలకు చెందిన విద్యార్థులు పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. తొలిరోజు నృత్యం, గాత్ర సంగీతం, వాయిద్య సంగీతం తదితర అంశాలపై వ్యక్తిగత, బృంద పోటీలు నిర్వహించారు. పోటీలను ప్రారంభించిన ప్రిన్సిపాల్ కె.రామకృష్ణారావు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి వున్న సృజనాత్మకతను వెలికితీసేందుకు కళాఉత్సవ్ పోటీలు ఎంతగానో ఉపకరిస్తాయన్నారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు,ఉత్సవాల నోడల్ అధికారి వి.చిన్నంనాయుడు, అధ్యాపకులు కాళ్ల అప్పారావు, సూరిబాబు, శ్రీనివాసరావు, లక్ష్మణరావు, మురళి తదితరులు పాల్గొన్నారు.

13, 14 తేదీల్లో జేవీవీ రాష్ట్ర మహాసభలు



పోస్టర్ విడుదల చేసిన జేవీవీ నాయకులు

విజయనగరం అర్బన్: జిల్లా కేంద్రంలో ఈ నెల 13, 14 తేదీల్లో జరగనున్న జన విజ్ఞాన వేదిక (జేవీవీ) 18వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎంవీఎన్ వెంకటరావు, నాయకులు వి.రాజగోపాల్, చీకటి దివాకర్, జి.నిర్మల పిలుపునిచ్చారు. స్థానిక జెడ్పీ మినిస్టీరియల్ భవనంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా రాజ్యాంగం పేర్కొన్న శాస్త్రీయ దృక్పథాన్ని ప్రజల్లో నాటేందుకు జేవీవీ కృషి చేస్తోందని చెప్పారు. మహాసభ ప్రారంభ సమావేశానికి జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు, జేవీవీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గేయానంద్, చెకుముకి పత్రిక పూర్వ సంపాదకులు ప్రొఫెసర్ ఎ.రామచంద్రయ్య, పూర్వ ఎమ్మెల్సీ వి.బాలసుబ్రహ్మణ్యం హాజరుకానున్నారని తెలిపారు.

పైడితల్లి పండగకు నేడు పందిరిరాట

విజయనగరం టౌన్: సిరులతల్లి పైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవాలకు శుక్రవారం పందిరి రాట మహోత్సవంతో అర్చకులు, ఆలయ అధికారులు అంకురార్పణ చేయనున్నారు. చదురుగుడి, వనంగుడి వద్ద పందిరిరాట వేసి ఉత్సవాలను లాంఛనంగా ప్రారంభించనున్నారు. పైడితల్లి అమ్మవారి మండల దీక్షలను భక్తులు స్వీకరించనున్నారు. ఈ అపురూపమైన ఘట్టాలను తిలకించేందుకు భక్తులు తరలిరానున్నారు. మూడులాంతర్లు వద్దనున్న చదురుగుడి ఆలయ ఆవరణలో భాద్రపద బహుళ పంచమిని పురస్కరించుకుని ఉదయం మండల దీక్షలు ప్రారంభిస్తారు. 9.30 గంటలకు పందిరి రాట వేయనున్నారు. వనంగుడి వద్ద 11 గంటలకు ముహూర్తం ప్రకారం పందిరి రాట, పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు పూజా కార్యక్రమాలకు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి కె.శిరీష మాట్లాడుతూ అక్టోబర్ 6న సోమవారం తొలేళ్ల మహోత్సవం, అక్టోబర్ 7న మంగళవారం సిరిమానోత్సవం నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిచేస్తున్నామన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులందరి సమన్వయంతో ఉత్సవాలను విజయవంతం చేసేదిశగా సాగుతున్నామన్నారు. అక్టోబర్ 14న మంగళవారం తెప్పోత్సవం, 19న ఆదివారం కలశ జ్యోతి ఊరేగింపు, 21న ఉయ్యాల కంబాల మహోత్సవం, 22న చండీహోమం, పూర్ణాహుతి వనంగుడి వద్ద నిర్వహిస్తామన్నారు. చండీహోమం, పూర్ణాహుతితో ఉత్సవాలు పూర్తవుతాయని పేర్కొన్నారు. భక్తులందరూ నెలరోజుల పాటు నిర్వహించే పైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవాల్లో ప్రతీరోజూ పర్వదినమేనని, అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవాలని కోరారు.

దోపిడీకి అడ్డాగా వారపు సంతలు

- తూనికల్లో వ్యత్యాసం
- కల్తీ సరుకులదే రాజ్యం
- సంతల ద్వారానే ఏజెన్సీలకు ఖైనీ, గుట్కా సరఫరా
- మోసపోతున్న గిరిజనం



కురుపాం మండల కేంద్రంలోని వారపు సంత



వారపు సంతలో విక్రయిస్తున్న వస్త్రాలు

కురుపాం: ఏజెన్సీలో వ్యాపారుల దోపిడీకి అడ్డాగా వారపు సంతలు నిలుస్తున్నాయి. కురుపాం నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో జరుగుతున్న వారపు సంతల్లో కల్తీ సరుకులు రాజ్యమేలుతున్నాయి. నిత్యావసర సరుకులైన పప్పులు, నూనెలు, కారం, పసుపు, సబ్బులు, వంట దినుసులు సైతం కల్తీలే ఎక్కువగా విక్రయిస్తున్నారు. ప్రతీ గురువారం కురుపాం మండల కేంద్రంలో జరిగే వారపు సంతకు దశాబ్దాల చరిత్ర ఉంది. ఆ ఒక్క రోజే ఈ సంతలో రూ.లక్షల్లో వ్యాపారం జరుగుతుంది. ఈ వారపు సంతపైనే నియోజకవర్గంలోని కొమరాడ, జియ్యమ్మవలస, కురుపాం, గుమ్మలక్ష్మీపురం మండలాలకు చెందిన గిరిజనులు ఆధార పడుతుంటారు. గిరిజనులు పండించే ఫలసాయాలను వారపు సంతకు తెచ్చి వస్తు మార్పిడి ద్వారాగానీ, విక్రయించగా వచ్చిన డబ్బులతో తమకు అవసరమైన నిత్యావసర సరుకులను స్థానికంగా ఉన్న వ్యాపారుల వద్ద, వారపు సంతలో కొనుగోలు చేస్తారు.

దోపిడీకి అడ్డాగా..

కురుపాం నియోజకవర్గంలో ఉన్న గిరిజన మండలాల్లో ప్రతీ వారం వారపు సంతలు నిర్వహిస్తున్నప్పటికీ వీటన్నిటిలో కురుపాం, గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రాల్లో జరిగే వారపు సంతల్లోనే రూ.లక్షల్లో వ్యాపారం జరుగుతుంది. ఈ వారపు సంతల్లో వ్యాపారుల తూకంలో భారీ వ్యత్యాసం కూడా ఉంటుందని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఎలక్ట్రానిక్ కాటాలు వచ్చిన నుంచి మరింత దోపిడీ ఎక్కువైందని తెలుస్తోంది. ఎలక్ట్రానిక్ కాటాల్లో వ్యాపారులు చేతివాటం (మైనస్ నంబర్ ఫీడింగ్) వలన గిరిజనులు మోసానికి గురవుతున్నారు. గిరిజన రైతులు తెచ్చే అల్లం, పసుపు, చిరుధాన్యాలు, కాయగూరలు, చింతపండు వంటి వస్తువులను ఇంటి వద్ద ఉన్న వారి కాటాల్లో గిరిజనులు సక్రమంగానే తూచి స్థానిక మార్కెట్లోకి, వారపు సంతల్లో విక్రయించేందుకు తీసుకొని రాగా 3 కేజీల నుంచి 5 కేజీల వరకు తక్కువ వ్యాపారులు చూపిస్తూ తమను మోసం చేస్తున్నారని గిరిజనులు వాపోతున్నారు.

ఖైనీ, గుట్కా విక్రయాలు జోరు..

వారపు సంతల ద్వారానే ఏజెన్సీలోని గ్రామాలకు ఖైనీ, గుట్కా వంటివి వారపు సంతల్లో వ్యాపారుల ద్వారానే ఏజెన్సీలోని గ్రామాలకు విస్తరిస్తున్నాయి. విచ్చలవిడిగా విక్రయాలు జోరందుకోవడంతో చాలా వరకు గిరిజన యువత కేన్సర్ వంటి వ్యాధుల బారిన పడుతున్నారు. అధికారులు, తూనికలు కొలతల శాఖ, నకిలీ వస్తువులు, నిత్యావసర సరుకులపై దృష్టి సారించాలని గిరిజన రైతులు కోరుతున్నారు.

వారపు సంతల్లోనే..



దశాబ్దాలుగా తామ పండించిన చింత, జీడి, పసుపు, అల్లం వంటి ఫల సహాయాలను వారపు సంతల్లోనే వ్యాపారులకు విక్రయిస్తుంటాం. తద్వారా మాకు అవసరమైన నిత్యావసర సరుకులను తమ వెంట తీసుకువెళ్తాం. అవి నాణ్యమైనవో లేక నాణ్యత లేనివో తెలియదు. తూకంలో కూడా వ్యత్యాసాలు ఉంటున్నాయి.

– తోయక బాబూరావు, దురుబిలి గ్రామం, కురుపాం మండలం

అధికారులు దృష్టి సారించాలి



వారపు సంతల్లో వస్తువులు, ఎలక్ట్రానిక్ కాటాలపైన సంబంధిత అధికారులు దృష్టి సారించాలి. అవగాహన లేని గిరిజనులకు తూనికలు కొలతల్లో మోసం జరుగుతుంది. దీంతో అమాయక గిరిజనం నష్టపోతున్నారు. మోసం చేస్తున్న వారిపై చర్యలు చేపట్టాలి.

– ఇంటికుప్పల రామకృష్ణ, ట్రైబల్ రైట్ ఫారం, జిల్లా అధ్యక్షుడు

ఉల్లాసంగా.. ఉత్సాహంగా...

- స్కూల్ గేమ్స్ జిల్లా స్థాయి పోటీలకు స్పందన
- ఫెన్సింగ్, వెయిట్ లిఫ్టింగ్, ఫుట్‌బాల్ జట్ల ఎంపిక పూర్తి



అండర్-17 విభాగంలో వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైన జిల్లా క్రీడాకారులు



రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

విజయనగరం: రాష్ట్ర స్థాయిలో జరగనున్న స్కూల్ గేమ్స్ క్రీడా పోటీల్లో పాల్గొనబోయే జిల్లా క్రీడాకారుల ఎంపిక పోటీలు ఉల్లాసంగా.. ఉత్సాహంగా సాగుతున్నాయి. జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విజయనగరం జిల్లా కేంద్రంలోని మూడు ప్రాంతాల్లో ఫెన్సింగ్, వెయిట్ లిఫ్టింగ్, ఫుట్‌బాల్ జట్ల ఎంపికలు నిర్వహించగా... వందలాది మంది క్రీడాకారులు పాల్గొన్నారు. హాజరైన క్రీడాకారులకు అండర్ – 14, 17 వయస్సుల విభాగాల్లో బాల, బాలికలకు వేర్వేరుగా ఎంపిక ప్రక్రియ నిర్వహించారు. నగరంలోని రాజీవ్ క్రీడా మైదానంలో జరిగిన ఫుట్‌బాల్ జట్ల ఎంపికలకు 500 మంది క్రీడాకారులు హాజరుకాగా... పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 72 మంది క్రీడాకారులు బాల, బాలికల విభాగాల్లో జిల్లా జట్లకు ఎంపికయ్యారు. విజ్జి స్టేడియంలో నిర్వహించిన ఫెన్సింగ్ పోటీలకు 120 మంది క్రీడాకారులు హాజరుకాగా.. 48 మంది క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించిన వారిలో ఉన్నారు. అండర్ – 17 విభాగంలో బాల, బాలికలకు నిర్వహించిన వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో 16 మంది క్రీడాకారులు అంతర్ జిల్లాల పోటీల్లో పాల్గొనేందుకు ఎంపికయ్యారు. ఎంపికైన క్రీడాకారులు త్వరలో రాష్ట్ర స్థాయిలో జరగబోయే స్కూల్ గేమ్స్ క్రీడా పోటీల్లో విజయనగరం జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించనున్నట్టు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శులు కె.గోపాల్, విజయలక్ష్మి తెలిపారు. ఎంపిక పోటీలను వ్యాయామ అధ్యాపకులు బంగార్రాజు, పివిఎస్ఎన్.రాజు, సౌదామణి, మాధవ్, ఆదిలక్ష్మి, నాయుడు, శ్రీనివాసరావు, తిరుపతిరావు, శివకుమార్, అనురాధ తదితరులు పర్యవేక్షించారు.

మాతృ, శిశు మరణాలు సంభవించకుండా చర్యలు : డీఎంహెచ్‌వో



సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో డాక్టర్ జీవనరాణి

విజయనగరం ఫోర్ట్: మాతృ, శిశు మరణాలు సంభవించకుండా చర్యలు చేపట్టాలని డీఎంహెచ్‌వో డాక్టర్ ఎస్.జీవనరాణి సూచించారు. స్థానిక జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో గురువారం మాతృ, శిశు మరణాలపై నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. రక్తహీనత ఉన్న గర్భిణులకు ఐరన్ మాత్రలు అందించాలన్నారు. రక్తం అవసరమైన వారికి రక్తం ఎక్కించాలని తెలిపారు. ఐరన్ సమృద్ధిగా ఉన్న ఆహార పదార్థాలు ప్రతీరోజు భోజనంలో ఉండేటట్టు చూడాలన్నారు. హైరిస్క్ గర్భిణులను ముందుగానే ఆసుపత్రిలో చేర్పించి ప్రసవం అయ్యే వరకు పర్యవేక్షణ చేయాలన్నారు. మాతృ, శిశు మరణాలు పునరావృతం అయితే సహించేది లేదన్నారు. కార్యక్రమంలో డాక్టర్ బి.శ్రీనివాస్, డాక్టర్ సుజాత, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ దీపక్ తదితరులు పాల్గొన్నారు.

చెరువుకు గండికొట్టి మా పొట్ట కొట్టారు..

- టీడీపీ నేతల అండతో జేసీబీతో చెరువుకు గండి
- వైఎస్సార్‌సీపీ సానుభూతిపరులమనే కక్ష



జిల్లా అధికారుల ఆదేశాలతో జేసీబీతో చెరువుకు గండి కొడుతున్న చిత్రం



విలేకరులతో మాట్లాడుతున్న పిడిశీల గ్రామ సర్పంచ్ పాండ్రంకి సూర్యమాధవి

గజపతినగరం : పిడిశీల గ్రామానికి చెందిన తాము పుష్కర కాలంగా చెరువు ద్వారా పంట పొలాలకు సాగునీరు వాడుకుంటూ వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తుంటే తాము వైఎస్సార్‌సీపీ సానుభూతిపరులమనే కక్షతో టీడీపీ నేతల అండతో చెరువులకు జేసీబీతో గండికొట్టి తమ పొట్ట కొట్టారని సర్పంచ్ పాండ్రంకి సూర్యమాధవి గురువారం తెలిపారు. గతంలో ఓ వ్యక్తికి చెరువు లీజుకు ఇవ్వడంతో ఇందులో చికెన్ వ్యర్థాలు వేసి హాని తలపెట్టడంతో గత జూలై నెలలో గ్రీవెన్స్‌లో గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఫిర్యాదు చేయడంతో అధికారులు తనిఖీ చేసి తాత్కాలికంగా చెరువు లైసెన్స్ అధికారులు నిలుపు చేశారని పేర్కొన్నారు. తరువాత చెరువులను క్లోరినేషన్ చేయించి మళ్లీ రీఓపెనింగ్ పెట్టుకోవాలని సూచించారని తెలిపారు. దీనికి ఫిషరీస్‌కు సంబంధించి పర్మినెంట్ లైసెన్సు ఉండడంతో దాన్ని గ్రీవెన్స్‌లో పెట్టామని పేర్కొన్నారు. తరువాత ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీ కొన్ని సూచనలు చేసి సంతకాలతో కూడిన స్టేట్‌మెంట్‌ను తీసుకున్నారని తెలిపారు. తరువాత చెరువు వినియోగానికి అవకాశం ఇచ్చారని తెలిపారు. ఇంతలో టీడీపీ మంత్రి జోక్యం చేసుకుని కలెక్టర్ ద్వారా ఏడాది పాటు చెరువులను తెరవకుండా లైసెన్స్‌ను నిలిపివేశారని పేర్కొన్నారు. చివరకు మంత్రి ఆదేశాలతో రాజకీయ కక్షతో చెరువును జేసీబీతో తవ్వేశారని పాండ్రంకి సూర్యప్రకాష్ దంపతులు విలేకరుల వద్ద తమ గోడు వెలిబుచ్చారు. టీడీపీ నేతల ఒత్తిళ్లతో రెవెన్యూ, ఫిషరీస్, పోలీసు అధికారులు మూకుమ్మడిగా వచ్చి తమ చెరువు ఖాళీ చేయించడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై సంబంధిత అధికారుల వద్ద సాక్షి ప్రస్తావించగా చెరువు లైసెన్స్ తాత్కాలికంగా నిలుపుదల చేశామని, క్లియరెన్స్ చేసుకుంటే మళ్లీ అనుమతులు ఇస్తామని తెలిపారు.

హోటల్ రంగాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాం..

- ఏపీ హోటల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జి.శ్రీనివాసరావు



సమావేశంలో మాట్లాడుతున్న ఏపీ హోటల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జి.శ్రీనివాసరావు

విజయనగరం: రాష్ట్రంలో హోటల్ అసోసియేషన్ రంగాన్ని రానున్న కాలంలో మరింత బలోపేతం చేస్తామని, హోటల్ రంగాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఏపీ హోటల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జి.శ్రీనివాసరావు తెలిపారు. పట్టణంలోని మెట్రో కన్వెన్షన్‌లో గురువారం జరిగిన ఏపీహెచ్ఏ రాష్ట్ర అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షునిగా విజయనగరం పట్టణానికి జి.శ్రీనివాసరావు, కార్యదర్శిగా అనంతపురం జిల్లాకు చెందిన కలమెడి రమణ, కార్యనిర్వాహక కార్యదర్శిగా ఒంగోలుకు చెందిన ఎదపాటి కొండయ్య, కోశాధికారిగా పశ్చిమగోదావరి జిల్లా తణుకు పట్టణానికి చెందిన బైల లక్ష్మీనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల పరిశీలకులు వెల్లడించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో నూతన కమిటీ అధ్యక్షుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయిన అనంతరం రాష్ట్రంలో హోటల్ రంగం మరింత అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి అన్ని విధాల తమ సహాయ సహకారాలు అందిస్తామని, అలాగే హోటల్ రంగం ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించి న్యాయం చేయాలని కోరారు. హోటల్ రంగం ఒక ఇండస్ట్రీగా పని చేస్తుందన్నారు. లక్షలాది మందికి ఉపాధి కల్పించే హోటల్ రంగం నుంచి ప్రభుత్వానికి కోట్లాది రూపాయల ఆదాయంతో పాటు పర్యాటకంగా అనేక సేవలను అందించడం జరుగుతుందన్నారు. త్వరలోనే అసోసియేషన్ తరపున ప్రభుత్వ పెద్దలను కలిసి మా యొక్క సమస్యలను విన్నవిస్తామన్నారు. కార్యక్రమంలో అన్ని జిల్లాల అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శులు, హోటల్స్ యజమానులు పాల్గొన్నారు.

వైద్యం వికటించి మహిళ మృతి

- పీఎంపీ వైద్యుడి నిర్వాకం
- ఆందోళనకు దిగిన బంధువులు



శ్రీసాయి ప్రజా వైద్యశాలలో మృతి చెందిన కిల్లారి తేజాలు

భామిని: మండలంలోని ఘనసర గ్రామానికి చెందిన కిల్లారి తేజాలు(58) కొత్తూరుకు చెందిన శ్రీసాయి ప్రజావైద్యశాలలో వైద్యానికి వెళ్లి మృతి చెందింది. తేజాలు మృతికి పీఎంపీ వైద్యుడు వై.నాగేశ్వరరావు నిర్లక్ష్యమే కారణమని బంధువులు ప్రజా వైద్యశాల ముందు ఆందోళనకు దిగారు. చివరకు కొత్తూరు ఎస్ఐ ఆధ్వర్యంలో పోలీసులు మృతురాలి బంధువులకు నచ్చజెప్పి మృతదేహాన్ని తరలించారు. వివరాల్లోకి వెళ్తే.. ఘనసర గ్రామానికి చెందిన తేజాలు కాళ్లు, చేతులు పీకుతున్నాయని భర్త తవిటినాయుడుతో కలిసి కొత్తూరులోని శ్రీసాయి ప్రజా వైద్యశాలకు గురువారం వెళ్లింది. అక్కడ పీఎంపీ వైద్యుడు నాగేశ్వరరావు రెండు ఇంజక్షన్లు వేసే సమయానికి తేజాలు అపస్మారక స్థితికి చేరుకుని మృతి చెందిందని భర్త తెలిపాడు. విషయం తెలుసుకున్న తేజాలు బంధులు ప్రజా వైద్యశాల వద్దకు చేరుకొని ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న కొత్తూరు ఎస్ఐ అక్కడకు చేరుకొని మృతురాలి బంధువులను శాంతింపజేశారు. భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పాతపట్నం ఆసుపత్రికి తరలించారు.

సైబర్ నేర కేసుల్లో దర్యాప్తు వేగవంతం

- ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు : ఎస్పీ

డెంకాడ : సైబర్ నేరాలపై నమోదైన కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయాలని ఎస్పీ వకుల్ జిందల్ పోలీసులను ఆదేశించారు. డెంకాడ పోలీస్టేషన్‌ను ఆయన గురువారం సందర్శించారు. వార్షిక తనిఖీకి విచ్చేసిన ఎస్పీ, విజయనగరం డీఎస్పీ ఎం.శ్రీనివాసరావులకు, భోగాపురం సీఐ జి.రామకృష్ణ పూల మొక్కను అందించి స్వాగతం పలికారు. పోలీసుల గౌరవ వందనాన్ని ఎస్పీ స్వీకరించారు. అనంతరం స్టేషను ప్రాంగణాన్ని, పోలీసు బిల్డింగ్‌లోని గదులను, ప్రాపర్టీ రూం, లాకప్ గదులను పరిశీలించారు. పోలీసుస్టేషన్ ప్రాంగణంలో సీజ్ చేసి ఉన్న వాహనాలను కూడా పరిశీలించి, ఆయా వాహనాలు ఏ కేసులో సీజ్ చేశారన్న విషయాలను అధికారులను అడిగి తెలుసుకొన్నారు. చట్ట ప్రకారం సీజ్ చేసిన వాహనాలను డిస్పోజ్ చేయాలని అధికారులను ఆదేశించారు. పోలీసుస్టేషను పరిధిలో నమోదవుతున్న కేసుల తీరును ఎస్పీ పరిశీలించి, ఆయా కేసులను సమీక్షించారు. బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాల జరిగేందుకు కారణాలను గుర్తించి, చర్యలు చేపట్టాలన్నారు. సైబర్ నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. పోలీస్ శాఖ రూపొందించిన సందేశాత్మక వీడియోలను క్షేత్ర స్థాయిలో ప్రదర్శించాలన్నారు. గ్రామ సందర్శనలు తరుచూ చేయాలని, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, పల్లె నిద్ర చేపట్టాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అంశాలను గుర్తించి నియంత్రించాలన్నారు. అనంతరం రిసెప్షను రిజిస్టరును పరిశీలించి, ఫిర్యాదులను ఏ విధంగా రిజిస్టరులో నమోదు చేస్తున్నది, డిస్పోజ్ చేస్తున్నది పరిశీలించారు. దర్యాప్తులో ఉన్న కేసుల సీడీ ఫైల్స్‌ను పరిశీలించి, దర్యాప్తు జరిగిన తీరును అధికారులను అడిగి తెలుసుకొని, దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. నేరాలను నియంత్రించేందు ఈ-పహారాతో కట్టుదిట్టమైన చర్యలు చేయాలన్నారు. పోలీసులు విధి నిర్వహణలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. పోలీసు సిబ్బంది కంప్యూటర్ పరిజ్ఞానం పెంపొందించుకోవాలని సూచించారు. ఎస్బీ సీఐ ఏవీ లీలారావు, ఎస్ఐ ఎ.సన్యాసినాయుడు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తప్పిన పెను ప్రమాదం

లక్కవరపుకోట : మండలంలోని అరుకు–విశాఖపట్నం జాతీయ రహదారి సంతపేట జంక్షన్ సమీపంలో గల వైఎస్సార్ కాలనీ వద్ద అదుపు తప్పి భారీ లారీ గురువారం బోల్తా పడింది. గోల్డుస్టార్ జంక్షన్ నుంచి ఎస్.కోట వైపు వెళ్తున్న లారీ సంతపేట జంక్షన్ సమీపంలోకి వచ్చేసరికి ఒక్కసారిగా బ్రేకులు ఫెయిల్ కావడంతో డ్రైవర్ అప్రమత్తమై చెంతనే గల రోడ్డు కల్వర్టును ఢీకొట్టాడు. స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి



నేలబావిలో పడి మృతి చెందిన రామారావు

విజయనగరం క్రైమ్: విజయనగరం రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధి రాకోడుకు చెందిన పి.రామారావు(35) నేల బావిలో పడి మృతి చెందినట్టు ఎస్ఐ అశోక్ తెలిపారు. ఆవుల మేతకై గడ్డి నిమిత్తం పొలాలకు వెళ్లిన రామారావు తిరిగి వస్తున్న తరుణంలో నేలబావిని తాకి ప్రమాదవశాత్తు బావిలో జారి పడిపోయాడు. సాయంత్రం అయినా భర్త ఇంటికి రాకపోవడంతో అనుమానంతో పొలం గట్లపై భార్య సంధ్య గాలించగా నేలబావిలో మృతదేహమై తేలాడు. ఈ మేరకు రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశామని ఎస్ఐ అశోక్ తెలిపారు.

ప్రజాభిప్రాయానికి ప్రభుత్వం కట్టుబడి ఉండాలి

- ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణమూర్తి

పార్వతీపురం రూరల్: మండలంలోని హెచ్‌కారాడవలస సమీపంలో ఉన్న ఎలుగుల మెట్టపై గ్రానైట్ తవ్వకాల కోసం బుధవారం నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో స్థానిక రైతులు, ప్రజలు తమ ప్రాంతంలో ఉన్న ఎలుగుల మెట్టపై తవ్వకాలు వద్దంటూ తెలిపిన ప్రజాభిప్రాయానికి ప్రభుత్వం కట్టుబడి ఉండాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.కృష్ణమూర్తి ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గ్రానైట్ తవ్వకాలు వద్దేవద్దని ప్రజలు వ్యతిరేకించారని, ఈ మేరకు రైతు సంఘం బలపరుస్తుందన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం అనుమతులు పూర్తి స్థాయిలో ఇవ్వాలనే ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. చినగుడబ మెట్టపై జరుగుతున్న క్వారీ వల్ల స్థానికంగా ఉన్న చెరువులు, పొలాల్లో రాతిబుగ్గి విరజల్లి పంటపొలాలు దెబ్బతినడమే కాకుండా చెరువుల సైతం పూడుకుపోవడం, ప్రజల ఆరోగ్యాలు దెబ్బతిన్నాయన్నారు. పార్వతీపురం ప్రాంతంలో ఉన్న బడిదేవరకొండ, బోడికొండ వంటి గతంలో జరిగిన అనుభవాలను వివరించారు. ఈ విధంగా ప్రభుత్వం ప్రజాభిప్రాయాలను పట్టించు కోకుండా ప్రైవేటు యాజమాన్యాలకు అనుమతిలిస్తే నష్టపోయేదీ ప్రజలని ఈ విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. కాదని ముందుకు వెళ్తే ప్రభుత్వం ప్రజా ప్రతిఘటనను ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు.

సూపర్ సిక్స్ సూపర్ ఫ్లాప్

సాలూరు:ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను సంపూర్ణంగా అమలుచేయకుండా మరోసారి ప్రజలను సీఎం చంద్రబాబు మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని వైఎస్సార్‌సీపీ పీఏసీ సభ్యుడు, మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర విమర్శించారు. సాలూరు పట్టణంలోని తన స్వగృహంలో స్థానిక విలేకరులతో గురువారం మాట్లాడారు. 50 ఏళ్ల వయస్సు దాటిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు పింఛన్లు ఇస్తామని ఎందుకు అమలుచేయలేదని ప్రశ్నించారు. పింఛన్ తీసుకున్న భర్త చనిపోతే భార్యకు స్పౌజ్ పింఛన్ ఇస్తున్నారే తప్ప కొత్త పింఛన్ ఒక్కటి కూడా మంజూరు చేయకపోవడం విచారకరమన్నారు. కూటమి పాలనా వైఫల్యానికి ఇదొక నిదర్శనమన్నారు. అరకొర బస్సులు ఉండడం వల్ల ఉచిత బస్సు పథకం మహిళలకు అక్కరకు రాలేదన్నారు. వైఎస్సార్‌సీపీ పోరుబాటతోనే స్త్రీశక్తి పథకాన్ని అమలుచేశారన్నారు. 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని, లేకుంటే నిరుద్యోగ యువతకు ప్రతినెలా రూ.3వేలు చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి సుమారు కోటి 50లక్షల మందిని మోసం చేశారన్నారు. రాష్ట్రంలో 8లక్షల ఉద్యోగాలంటూ యాడ్‌లు ఇస్తూ ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

ఆడబిడ్డ నిధి ఇచ్చారా?

18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న మహిళలకు ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1500 చొప్పున ఏడాదికి రూ.18వేలు ఇస్తామని హామీ ఇచ్చి ఎగ్గొట్టారన్నారు. సుమారు కోటి 50 లక్షల మందికి ఆడబిడ్డ నిధి అందజేయకుండా మోసం చేసిన ఘనత చంద్రబాబుదేనన్నారు. ఆటో, ట్యాక్సీ, లారి డ్రైవర్లకు కూడా వాహనమిత్ర కింద రూ.15వేలు ఇస్తామని చెప్పి ఇంతవరకు లబ్ధిచేకూర్చలేదని విమర్శించారు. ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలు పూర్తిస్థాయిలో అమలుకాలేదని, ఇప్పటికీ చాలామంది లబ్ధిదారులు పథక లబ్ధికోసం కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వ మోసపూరిత పాలనను ప్రజలు గమనిస్తున్నారని, సరైన సమయంలో బుద్ధిచెబుతారన్నారు.

అక్రమ మందుగుండు నిల్వలు సీజ్



మందుగుండు సామగ్రి స్వాధీనం చేసుకున్న పోలీసులు

కొమరాడ: మండలంలోని శివిని గ్రామ సమీపంలో దీపావళి మందుగుండు సామాగ్రి అక్రమ నిల్వలు గురువారం పోలీసులు గుర్తించి సీజ్ చేశారు. దీనికి సంబంధించి ఎస్ఐ కె.నీలకంఠం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి ముందస్తు సమాచారం మేరకు శివిని గ్రామానికి చెందిన సేనాపతి రాజేష్ రానున్న దసరా, దీపావళి పండగలు నేపథ్యంలో అక్రమంగా మందుగుండు సామగ్రి నిల్వలు ఉంచారన్నారు. తమిళనాడు రాష్ట్రం శివకాశి నుంచి ఈ సామగ్రి తీసుకుని వచ్చి అనుమతులు లేకుండా భద్రపరిచారని తమకు వచ్చిన సమచారం మేరకు సిబ్బందితో కలసి దాడి చేసినట్టు తెలిపారు. రూ.2లక్షల విలువ గల సామగ్రి స్వాధీనం చేసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించి సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్టు తెలిపారు.